క్లుప్తంగా...

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బండ్లగూడ: ప్రజల సౌకర్యార్థం ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను నిర్వహిస్తు సమస్యలను పరిష్కరిస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోకరి సురేష్‌గౌడ్ వెల్లడించారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలో రోడ్డు పనులకు శంకుస్థాపన నిర్వహిస్తున్నామన్నారు. దర్గా సర్వీస్ రోడ్డు నుంచి ట్రంప్ విల్లాస్, పూర్ణ గార్డెన్ మీదుగా కిస్మత్‌పూర్ వివేకానంద విగ్రహం వరకు 30 ఫీట్ల బీటీ రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ శంకుస్థాపన చేస్తారన్నారు.

వేము వందనంకు అవార్డు



రాజేంద్రనగర్: ఆర్యని సకల కళావేదిక సంస్థ గౌతమేశ్వర సాహితి కళాసేవ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి కవితా పోటీల్లో రాజేంద్రనగర్‌కు చెందిన కవి వేము వందనం ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో రెండు అంశాలలో రెండు గంటల్లో కవితాపోటీలను నిర్వహించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 10వ తేదీన కరీంనగర్‌లోని ఫిలింభవన్‌లో జరగనున్న వేడుకల్లో ఈ బహుమతిని అందజేస్తారన్నారు.

సీతారంజిత్‌రెడ్డికి శుభాకాంక్షలు



సీతారంజిత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

మణికొండ: తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలిగా ఎన్నికైన చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి సతీమణి సీతారంజిత్‌రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువలు కొనసాగుతున్నాయి. గురువారం మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు నీలేష్ ప్రసాద్ దూబే, నక్షత్రం గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీతారంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలకు వెళ్లే భక్తులకు మరిన్ని సౌకర్యాలను కల్పించి సౌకర్యవంతంగా దర్శనం చేసుకునే అవకాశం కలుగుతుందని భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, నాయకుడు దిలిప్ పాల్గొన్నారు.

షర్మిలకు స్వాగతం



రాజేంద్రనగర్: సోనియాగాంధీతో ఢిల్లీలో చర్చలు ముగించుకుని గురువారం రాత్రి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిలకు సీనియర్ నాయకుడు దయానంద్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.

నేడు బీజేపీ ప్రవాస్ యోజన

రాయదుర్గం: బీజేపీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రవాస్‌యోజనలో భాగంగా శుక్రవారం గౌలిదొడ్డిలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో కార్యక్రమం నిర్వహిస్తామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తెలిపారు. గచ్చిబౌలి డివిజన్, భారతినగర్ డివిజన్ల సమావేశాన్ని ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి మునిరత్నంనాయుడు, బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాఘవేందర్ రావు, ప్రవాస్‌యోజన ఇన్‌చార్జీ రవికుమార్ యాదవ్ విచ్చేస్తారని చెప్పారు. ఈ సమావేశంలో ఆయా డివిజన్ల కార్యవర్గ శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొనాలని ఆయన కోరారు.

పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

గోల్కొండ: నియోజకవర్గంలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. గురువారం ఆయన జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన కార్వాన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై చర్చించారు. పలు వివిధ డివిజన్‌లలో అభివృద్ధి పనులు ప్రారంభమై మధ్యలోనే ఆగిపోయాయని అన్నారు. మరికొన్ని పనులు నెమ్మదిగా సాగుతున్నాయని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని దీనివల్ల పనులు సకాలంలో పూర్తి అవుతాయన్నారు. వివిధ శాఖల అధికారులతో మాట్లాడి అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే మొదలు పెట్టి పూర్తి చేయిస్తానని ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.



ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌కు రాఖీలు కడుతున్న మహిళలు



మణికొండ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ఘనంగా రక్షా బంధన్

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించుకున్నారు. తమ్ముళ్లకు అక్కలు, అన్నలకు చెల్లెళ్లు రాఖీలు కట్టి తమ సోదరభావాన్ని చాటుకున్నారు. కులమతాలకతీతంగా ఆత్మీయ, అనురాగ బంధాన్ని చాటి చెప్పారు. దూర ప్రాంతాల్లో ఉంటున్న అన్నలు, తమ్ముళ్ల వద్దకు అక్కాచెల్లెళ్లు వెళ్లి రాఖీలు కట్టి తమ బంధాన్ని చాటి చెప్పారు.

–రాజేంద్రనగర్ జోన్ బృందం



పుప్పాలగూడలో సోదరుడికి రాఖీ కట్టిన సోదరి



రాముగౌడ్‌కు రాఖీలు కడుతున్న మహిళా నాయకులు



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డికి రాఖీలు కడుతున్న మహిళలు



కిస్మత్‌పూర్ యాదాద్రి కాలనీలో తమ్ముడికి రాఖీ కడుతున్న చిన్నారి అక్క



నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంకటేష్‌యాదవ్‌కు రాఖీ కడుతున్న సోదరి



రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు రాపోలు సత్తయ్యకు రాఖీ కడుతున్న సోదరి



పద్మశ్రీహిల్స్‌లో రాఖీ కడుతున్న సోదరి



బుద్వేల్‌లో అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు



తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

అభివృద్ధి పనులు బాగున్నాయ్



అలకాపూర్‌లోని ఫ్రీడం పార్కును పరిశీలించిన పమీల సత్పతి

సీడీఎంఏ డైరెక్టర్ పమీల సత్పతి

మణికొండ: మున్సిపాలిటీలో చేపట్టిన పార్కులు, శ్మశానవాటిక, క్రికెట్ స్టేడియం, నర్సరీల అభివృద్ధి పనులు బాగున్నాయని రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పమీల సత్పతి అభినందించారు. గురువారం ఆమె మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పర్యటించారు. అలకాపూర్ టౌన్‌షిప్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నర్సరీ, ఫ్రీడం పార్కు, ఎల్ఐసీ పార్కు, మణికొండ శ్మశాన వాటిక, క్రికెట్ గ్రౌండ్‌లను పరిశీలించి మాట్లాడారు. మున్సిపాలిటీలలో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వ మార్గదర్శకంలో ఏర్పాటు చేయటం బాధ్యత అన్నారు. అలాంటి సౌకర్యాలను ప్రజలకు అందించనప్పుడే వారు సుఖవంతమైన జీవనం కొనసాగించటంతో పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులను అభినందిస్తారన్నారు. మున్సిపాలిటీ ప్రజలకు అవసరమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్, నూతన మున్సిపల్ కార్యాలయాన్ని త్వరగా పూర్తి చేయాలని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా మరిన్ని మూత్రశాలలు, మరుగుదొడ్లను నిర్మించాలని సూచించారు. మిగిలి ఉన్న పార్కులను ఇదే తరహాలో అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్‌కుమార్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, డీఈ దివ్యజ్యోతి, మేనేజర్ రమేష్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు బి. పద్మారావు, ఎ.నవీన్‌కుమార్, శ్రీకాంత్‌స్వామి పాల్గొన్నారు.



గాయత్రీ యజ్ఞంలో పాల్గొన్న పద్మశాలి సంఘం సభ్యులు

ఘనంగా శ్రావణ పౌర్ణమి

మైలార్‌దేవ్‌పల్లి: శ్రావణ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ భవన ఋషి కాలనీ పద్మశాలి సంఘం ట్రస్టు భవనంలో కాలనీ అధ్యక్షుడు దొంత రాజు ఆధ్వర్యంలో గురువారం గాయత్రీ యజ్ఞం నిర్వహించారు. పద్మశాలి కులబాంధవులు యజ్ఞోపవీతం ధరించుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం సమన్వయ కమిటీ సభ్యులు ఏర్వ సత్యనారాయణ, కాశిగారి యాదగిరి, జగదీష్ ,సామల యాదయ్య,కొంకతి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

లిబర్టీ: రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 22 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని దళిత బహుజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర శాఖ కో ఆర్డినేటర్ ఇటికా గణేష్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరారు. గురువారం సమాఖ్య కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేవలం ఐదు వేల టీచర్ పోస్టులకు మాత్రమే ప్రభుత్వం భర్తీ చేస్తుందని పేర్కొన్నారు. ప్రధానంగా ఆంగ్ల, గణిత, సైన్స్ వంటి కీలక పోస్టులు చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు అనేక సంవత్సరాలుగా ఖాళీగా ఉండటం వల్ల విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేటు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ప్రకటిస్తున్నా ఆచరణలో ఉపాధ్యాయ పోస్టులు ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. 30 మంది విద్యార్థులకు ఒక్క టీచర్ ఉన్నారని ఇది హేతుబద్ధం కాదని అన్నారు.

ఫంక్షన్ హాల్ యజమానిపై కేసు

శంషాబాద్: పెళ్లి వేడుకలో చిన్నారి మృతికి కారణమైన ఫంక్షన్ హాల్ యజమానిపై కేసు నమోదు చేశారు. బుధవారం పట్టణంలోని మే ఫేర్ ఫంక్షన్ హాల్లో వివాహానికి హాజరైన శ్రీకాంత్, మౌనిక దంపతుల కుమారుడు అభిజిత్‌రెడ్డి మూత లేకుండా ఉన్న సెప్టిక్ ట్యాంకు పడి మృతిచెందిన సంగతి తెలిసిందే. ఫంక్షన్ హాల్ నిర్వాహకులే ఇందుకు కారణమని కుటుంబ సభ్యులు, బంధువు జాతీయరహదారిపై బైఠాయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిర్వాహకుడు కాలాపత్తర్ నివాసానికి చెందిన అజ్మత్‌బేగ్‌పై కేసు నమోదు చేశారు.


క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

జియాగూడ: క్రీడల్లో జియాగూడ భారత అభ్యుదయ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల హెచ్ఎం దేవేందర్ అన్నారు. ఇటీవల జరిగిన కబడ్డీ ఖోఖో, 67వ ఎస్‌జీఎఫ్ ఇంటర్ స్కూల్ గోల్కొండ మండల్ టోర్నమెంట్ సెలక్షన్‌కు సుమారు 10 మంది విద్యార్థులు ఎన్నికయ్యారు. ఖోఖోలో గోల్కొండ మండల స్థాయిలో స్కూల్ విద్యార్థి షీల్డ్‌ను గెలుపొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని స్కూల్ యాజమాన్యం అభినందించారు. పీఈటీ అంబుజీపు రానిక్, ఉపాధ్యాయులు కిషన్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభినందన.. రివార్డు

గచ్చిబౌలి: మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించే ఏఆర్ పీసీ జి రాజయ్యను గురువారం సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర అభినందించారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్‌లో రాజయ్యకు సీపీ రివార్డును అందించారు. పీసీ రాజయ్య దుర్గం చెరువు కేబుల్‌బ్రిడ్జిపై టాస్క్‌ఫోర్స్/టీటీఎఫ్‌లో విధులు నిర్వర్తిస్తుంటారు. కేబుల్ బ్రిడ్జిపై అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండేవారిని విచారించి వారిని మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీసులకు అప్పగించేవాడు. వారికి కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించేవారు. ఈ మేరకు రాజయ్యను సీపీ అందించారు.

రాఖీలు కట్టి.. బిక్షాటన చేసి



ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలంటూ రెండు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న సెకండ్ ఏఎన్ఎంలు గురువారం పట్టణంలో రాఖీలు కడుతూ బిక్షాటన చేశారు. ప్రభుత్వం తమ మొర ఆలకించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించే వారకు తమ పోరాటం ఆగదన్నారు.

–శంషాబాద్

ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టం



ఆరోగ్య రథాన్ని ప్రారంభిస్తున్న తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: ప్రజలకు సేవ చేసే అవకాశం రావడంతో ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన తోకల ఆరోగ్య రథానికి గురువారం సీనియర్ నాయకులు తోకల శ్రీశైలంరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు, ఆలయ పండితులు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలను అలవర్చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. త్వరలోనే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రావడం జరుగుతుందన్నారు. ఆరోగ్యం కోసం మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. ప్రజల మెరుగైన వైద్య సేవలు అందించడానికి మంచి ఆరోగ్యమే ధ్యేయంగా తోకల ఆరోగ్య రథానికి శ్రీకారం చుట్టామన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ: ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్ చంద్ర వెల్లడించారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని 9,10,11 డివిజన్‌లలో ఆయన పర్యటిస్తూ చెత్త సేకరణ కార్మికులు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆటో రిక్షా కార్మికులు ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి తీసుకోవాలన్నారు. అందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆటో రిక్షా డ్రైవర్‌తో పాటు కార్మికులు జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్లౌస్, మాస్క్, రిఫ్లెక్టింగ్ జాకెట్స్ ఉపయోగించాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసే విధంగా ప్రతి ఇంటి వారికి చెప్పాలన్నారు. అందుకు శానిటరీ అధికారులు, జవాన్లు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవి, శానిటరీ జవాన్లు జగన్, తౌఫిక్, రాము సిబ్బంది పాల్గొన్నారు.

గ్రేహౌండ్స్ సేవలు మరువలేనివి



అదనపు తరగతులను ప్రారంభించిన డీజీ, సీపీలు

మణికొండ: సమాజహితం కోసం గ్రేహౌండ్స్ సిబ్బంది వారి విధుల్లో భాగంగా అనేక రోజులు తమ కుటుంబాలను వదిలి అడవుల్లో విధులు నిర్వర్తిస్తారని వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ఎంత చేసినా తక్కువేనని గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాష్ట్ర గ్రేహౌండ్స్‌లో ఉన్న వాగ్దేవి స్కూల్‌లో నూతన తరగతి గదులను ఆయన సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, ఏఆర్‌కే–ఎస్‌పీహెచ్ఎస్ 88 ఫౌండేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాసనగర్ గ్రేహౌండ్స్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న వాగ్దేవి ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు తరగతి గదుల కొరత ఉందని అడిగిన వెంటనే నూతన తరగతి గదులను నిర్మించేందుకు ముందుకు వచ్చిన పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఏఆర్‌కే–ఎస్‌పీహెచ్ఎస్–88 ఫౌండేషన్ సిబ్బంది పూర్తి చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీపీ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ.. హైదర్‌గూడ లోని సెయింట్ పాల్స్ స్కూల్‌లో 1988 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కలిసి ఏఆర్‌కే–ఎస్‌పీహెచ్ఎస్ 88 ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి సమాజానికి తమ వంతు సాయం అందిస్తున్నారని, తాను అందులో సభ్యుడిగా ఉన్నందుకు గర్విస్తున్నానన్నారు. 2004లో వ్యాసనగర్, గ్రేహౌండ్స్‌లో అప్పటి డీజీపీ అనురాగ్ శర్మ వాగ్దేవి స్కూల్‌ను ప్రారంభించారన్నారు. అందులో విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటంతో తరగతి గదులు సరిపోవటం లేదనే విషయాన్ని తెలుసుకుని ప్రస్తుతం మరో నాలుగు గదులను నిర్మించామన్నారు. ఆర్క్ ఫౌండేషన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ తరఫున విద్య, వైద్యం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు రోహిత్‌రాజు, రమేష్, సోమేశ్వర్‌సింగ్, వినాయకరావు, డాక్టర్ సుధీర్‌ప్రసాద్, రాజేశ్‌బో, రాజేశ్ కుమార్ అగర్వాల్, ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఆంక్షలు

నేడు హెచ్ఐసీసీలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలు

రాయదుర్గం: భారత స్వతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా మాదాపూర్‌లోని హెచ్ఐసీసీ ప్రాంతంలో శుక్రవారం సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో ఆయా మార్గాలలో ట్రాఫిక్ సమస్యల నివారణకు చర్యలు తీసుకున్నారు.

ఆంక్షలు అమలయ్యే సమయాలు..
ఉదయం 7 గంటల నుంచి..
సాయంత్రం 6 గంటల వరకు..

- నీరూస్ జంక్షన్–సైబర్‌టవర్స్ జంక్షన్, మెటల్ చార్మినార్ జంక్షన్, గూగుట్(సీఐఐ) జంక్షన్, కొత్తగూడ జంక్షన్ రోడ్డు
- మెటల్ చార్మినార్ జంక్షన్, ఖానామెట్ జంక్షన్, హైటెక్స్/హెచ్ఐసీసీ/న్యాక్‌రోడ్డు
- జేఎన్‌టీయూ–సైబర్ టవర్స్, బయోడైవర్సిటీ జంక్షన్
- గచ్చిబౌలి జంక్షన్, బొటానికల్ గార్డెన్ జంక్షన్, కొత్తగూడ జంక్షన్, కొండాపూర్ జంక్షన్

ప్రత్యామ్నాయ మార్గాలు.......

- ట్రాఫిక్ నీరూస్ నుంచి గచ్చిబౌలి జంక్షన్ వైపు ట్రాఫిక్‌ను సీఓడీ (అయ్యప్ప సొసైటీ మాదాపూర్) వద్ద మళ్లించబడుతుంది.
- దుర్గంచెరువు వైపు–ఇనార్బిట్–ఐటీసీ కోహినూర్–ఐకియా బయోడైవర్సిటీ గచ్చిబౌలి, సైబర్ టవర్స్ జంక్షన్‌ను నివారించాలి
- మియాపూర్, కొత్తగూడ, హఫీజ్‌పేట్ ప్రాంతాల నుంచి హైటెక్‌సిటీ వైపు ట్రాఫిక్ సైబర్‌టవర్స్–జూబ్లీహిల్స్ రోలింగ్ హిల్స్, ఏఐజీ ఆస్పత్రి–ఐకియా–ఇనార్బిట్–దుర్గంచెరువు రహదారిని ఉపయోగించవచ్చు. సైబర్ టవర్స్ జంక్షన్‌ను నివారించండి
- ఆర్‌సీపురం, చందానగర్ నుంచి మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల వైపు ట్రాఫిక్ ఉండవచ్చు.
- బీహెచ్ఈఎల్–నల్లగండ్ల–హెచ్‌సీయూ, ట్రిపుల్ ఐటీ గచ్చిబౌలి రోడ్డును వినియోగించాలి. ఆల్విన్, కొండాపూర్‌ను రోడ్డును నివారించాలి.

భారీ వాహనాలపై ఈ రూట్లలో..

- జేఎన్‌టీయూ నుంచి సైబర్ టవర్స్
- మియాపూర్ నుంచి కొత్తగూడ
- కావూరి హిల్స్ నుంచి కొత్తగూడ
- బయోడైవర్సిటీ నుంచి సైబర్‌టవర్స్
- నారాయణమ్మ కాలేజ్ నుంచి గచ్చిబౌలి

ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగస్వాములవ్వాలి



మొక్క నాటుతున్న ప్రొ.వనజ

రాయదుర్గం: సమ్మిళిత విద్య ప్రతి విద్యార్థికి విలువనిస్తుందని న్యూఢిల్లీ జామియా మిలియా ఇస్లామియా యూనివర్శిటీ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ సారా బేగం పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయంలో 'ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్' అనే అంశంపై ఎక్స్‌టెన్షన్ లెక్చర్ కార్యక్రమం, ప్లాంటేషన్ డ్రైవ్‌పై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాంటేషన్ డ్రైవ్‌లో అందరూ భాగస్వాములు అయితేనే అది విజయవంతం అవుతుందన్నారు. స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్ డీన్ ప్రొఫెసర్ వనజ మాట్లాడుతూ విద్యలో చేర్చడం యొక్క ఔచిత్యం, తరగతి గదిలో చేర్చడానికి మార్గదర్శకాల ఆవశ్యకత గురించి వివరించారు. ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ షాహీన్ షేక్ ముగింపు ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ అశ్విని, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ అష్రఫ్ నవాజ్, డాక్టర్ వీఎస్ సుమి ప్రసంగించారు.

'మేరీ మాటీ మేరా దేశ్'లో ప్లాంటేషన్ డ్రైవ్

ఉర్దూ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్ ఆధ్వర్యంలో 'మేరీ మాటీ మేరా దేశ్'లో ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎం వనజ మొక్కను నాటారు. ప్రొఫెసర్లు షాహీన్ షేక్, సిద్దిఖీ మహ్మద్, మహ్మద్ మోషాహిద్, వికరఉన్నీసా, డాక్టర్ అశ్విని, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు.